www.janasakshi.in

జన సాక్షి

తెలుగు దిన పత్రిక

బుధవారం 10-12-2025


4th ANNIVERSARY

జన సాక్షి వార్షికోత్సవం

ఆంధ్రప్రదేశ్ | తెలంగాణ | విజయవాడ | శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు | ప్రకాశం | చిత్తూరు | సంపుటి 4 | సంచిక 40 | పేజీలు 6

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

- రియల్‌టైమ్‌లో పట్టాదారు పాస్ పుస్తకాల ఆటో మ్యుటేషన్
- 2027 డిసెంబర్ నాటికి భూముల రీసర్వే పూర్తి కావాలి
- రెవెన్యూ శాఖ సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆదేశం



**అమరావతి / జనసాక్షి**

రాష్ట్రంలో రెవెన్యూ సేవలు మరింత సులభతరం కావాలని, చిక్కుముడులు లేకుండా చూడాలని అధికారులకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకాలు సహా అన్నింటా రియల్ టైమ్‌లో ఆటో మ్యుటేషన్ విధానాన్ని తప్పనిసరిగా అమలు చేయాలని ఆదేశించారు. రిజిస్ట్రేషన్ అయిన వెంటనే ఆటోమ్యూటేషన్ జరిగేలా వ్యవస్థను తీర్చిదిద్దాలని స్పష్టం చేశారు. పట్టాదారు పాస్ పుస్తకం కోసం భూ యజమానులు పదేపదే కార్యాలయాల చుట్టూ తిరిగే పరిస్థితి ఉండకూడదని, రెవెన్యూ శాఖలో ఏడాదిలోగా పూర్తి ప్రక్షాళన జరగాలని స్పష్టం చేశారు. దీనిపై ప్రతీనెలా సమీక్షిస్తానని ముఖ్యమంత్రి వెల్లడించారు. సచివాలయంలో రెవెన్యూ శాఖపై ముఖ్యమంత్రి మంగళవారం నిర్వహించిన సమీక్షా సమావేశానికి రెవెన్యూ శాఖ మంత్రి అనగాని సత్యప్రసాద్, రెవెన్యూ శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి సాయి ప్రసాద్, సీసీఎల్ఏ అధికారులు హాజరయ్యారు. పీజీఆర్ఎస్‌లో మ్యుటేషన్, పట్టాదారు పాస్ పుస్తకాలకు సంబంధించి 1,97,915 ఫిర్యాదులు వచ్చాయని సమావేశంలో అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ల్యాండ్ నేచర్, క్లాసిఫికేషన్ సంబంధిత వివాదాల దరఖాస్తులు 1,00,835, రీసర్వే అనంతరం భూమి తగ్గిందని వచ్చిన పీజీఆర్ఎస్ దరఖాస్తులు 1,00,295, జాయింట్ ఎల్‌పీఎంలపై 2,40,479 ఫిర్యాదులు నమోదైనట్టు వివరించారు.

**రీసర్వే పురోగతిపై ప్రతీ నెలా నివేదికలి**

ప్రస్తుతం 6,693 గ్రామాల్లో రీసర్వే పూర్తి కాగా, ఇంకా 10,123 గ్రామాల్లో చేయాల్సి ఉందని అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అయితే 2027 డిసెంబరు నాటికి రీసర్వే ప్రక్రియ పూర్తి చేయాలని సీఎం ఆదేశించారు. ప్రతీ నెలా రీసర్వే పురోగతిపై నివేదిక ఇవ్వాలని నిర్దేశించారు. జాయింట్ లాండ్ పార్సెల్ మ్యాప్స్ వివాదాలను త్వరితగతిన పరిష్కరించాలని, భూమి వివరాలు డేటా బేస్ ఆన్‌లైన్‌లో ఉంటే ఈసీ జారీ చేయడం సులభమవుతుందని సీఎం అన్నారు. అలాగే 22ఏ జాబితా నుంచి తొలగించాలని వచ్చిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాలని సీఎం సూచించారు. 22ఏ ఫ్రీ హోల్డ్ భూముల విషయంలో అత్యంత జాగ్రత్తగా వ్యవహరించాలని చెప్పారు. డాక్యుమెంట్ల వివరాలను ట్యాంపర్ చేయకుండా బ్లాక్ చెయిన్ లాంటి పటిష్ట వ్యవస్థను తీసుకురావాల్సిన అవసరం ఉందన్నారు. భూముల వివరాలు అన్నీ పారదర్శకంగా ఆన్‌లైన్‌లో ఉంచితే వివాదాలు తలెత్తవని సూచించారు. డిస్ప్యూటెడ్ ల్యాండ్స్‌గా పరిగణించడం, వాటిని తొలగించడం వంటి అధికారం ఇన్నాళ్లూ జాయింట్ కలెక్టర్‌కు ఉండగా... ఇకపై డిస్ప్యూటెడ్ ల్యాండ్స్

వివరాలు 2లో..

## భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

- రెవెన్యూ సమస్యలన్నీ ఏడాదిలోగా జాయింట్ కలెక్టర్లు పరిష్కరించాలి
- 2027 జనవరి నాటికి రీసర్వే 2.0 పూర్తి
- ఇక నుండి ఆలస్యం లేకుండా పాస్ పుస్తకాల పంపిణీ పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో మ్యూటేషన్
- రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్




**అమరావతి / జనసాక్షి**

ఎటు వంటి భూ వివాదాలు లేని రాష్ట్రంగా ఆంధ్రపందేశ్ ను తీర్చిదిద్దేంకు అవసరమైన అన్ని చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూశాఖపై

వివరాలు 2లో..

# అపరిశుభ్రతే అసలు జబ్బు...

- ప్రజల్లో చైతన్యం పెంచాలి
- స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనానికి వైద్యనిపుణులతో టాస్క్‌ఫోర్స్
- ప్రభుత్వ చర్యలతో 48 శాతం తగ్గిన అంటువ్యాధులు
- డెంగ్యూ 56 శాతం, మలేరియా 11 శాతం, చికున్ గున్యా 46 శాతం తగ్గుదల
- సీజనల్ వ్యాధులను పూర్తిగా కట్టడి చేయాలి
- వైద్య ఆరోగ్య శాఖపై సమీక్షలో ముఖ్యమంత్రి చంద్రబాబు



**అమరావతి / జనసాక్షి**

స్క్రబ్ టైఫస్‌పై అధ్యయనం చేసేందుకు, భవిష్యత్‌లో దీన్ని పూర్తిగా నివారించేందుకు జాతీయ స్థాయి వైద్య నిపుణులతో ప్రత్యేక టాస్క్‌ఫోర్స్ ఏర్పాటు చేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అదేశించారు. సచివాలయంలో వైద్యారోగ్య శాఖపై సీఎం చంద్రబాబు సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్రంలో స్క్రబ్ టైఫస్ తీవ్రత, దాని బారిన పడినవారికి అందుతోన్న వైద్య సాయంపై సమీక్ష చేశారు. రాష్ట్రంలో ప్రస్తుతం 1,592 మంది స్క్రబ్ టైఫస్ బారిన పడ్డారని సీఎంకు అధికారులు వివరించారు. అత్యధికంగా చిత్తూరు జిల్లాలో 420 కేసులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. అయితే ఈ వ్యాధి కారణంగానే ప్రాణాలు పోతున్నట్లు ఇప్పటి వరకు నిర్ధారణ కాలేదని చెప్పారు. చనిపోయిన 9 కేసుల్లోనూ

వివరాలు 2లో..

## అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది: అనిత

**అమరావతి / జనసాక్షి**

అగ్రిగోల్డ్ బాధితుల సమస్య పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని హెూంశాఖ మంత్రి అని అన్నారు. బాధితులెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, అన్ని విధాలా న్యాయం చేసేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. సచివాలయంలో హెూం మంత్రి అనితను అగ్రిగోల్డ్ బాధితులు కలిశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. నిరాశపడి ఎలాంటి అఘాయిత్యాలకు పాల్పడొద్దని సూచించారు. నష్టపోయిన ప్రతి ఒక్కరికీ తప్పకుండా న్యాయం చేస్తామన్నారు.



జన సాక్షి

బుధవారం
10 డిసెంబర్ 2025

# రెవెన్యూ సేవలు మరింత సులభతరం

పరిష్కరించే అధికారం ఆర్డీవోలకు ఇవ్వాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. ఒక్కల భూములను 22ఏ జాబితా నుంచి తొలిగించే ప్రక్రియను వేగవంతం చేయాలని చెప్పారు. 1999 వరకూ ప్రాథమిక సహకార సంఘాల వద్ద తాకట్టు పెట్టిన అసైన్డ్ భూములు కూడా 22ఏ జాబితా నుంచి తొలిగించాలన్నారు. బంజరు భూములు 1954 కంటే ముందు సేల్ డీడ్స్ రిజిస్టర్ ఆఫ్ హెూల్డింగ్స్‌ను 22ఏ నుంచి తొలగించాలని చెప్పారు.

**రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యం**

'మున్సిపల్ పరిధిలో ఉన్న అసైన్డ్ భూములు మంత్రుల కమిటీ సిఫార్సు మేరకు 250 చదరపు గజాల లోపు స్థలాల్ని 50 శాతం బేస్ వాల్యూతో రెగ్యులరైజ్ చేయండి. అలాగే ఆక్వా కల్చర్ చేస్తున్న అసైన్డ్ భూముల్ని సబ్ రిజిస్ట్రార్ విలువ ప్రకారం రెగ్యులరైజ్ చేయాలి. అలాగే...10వ తరగతి పూర్తి చేసిన విద్యార్థులకు కుల ధృవీకరణ పత్రం వెంటనే పొందేలా కార్యాచరణ రూపొందించాలి. ఆర్టీజీఎస్‌తో అనుసంధానించిన సమాచారం ద్వారా ఆదాయ ధృవపత్రం ఇవ్వాలి. స్టాంపులు, రిజిస్ట్రేషన్ల శాఖలో రూ.10,169 కోట్ల రెవెన్యూ లక్ష్యంగా పెట్టుకున్నాం. మార్కెట్ విలువలతో భూమి విలువలు అప్ గ్రేడ్ చేయండి.' అని ముఖ్యమంత్రి అధికారులకు స్పష్టం చేశారు.

**రెవెన్యూ శాఖలో 86 శాతం వివాదాలు పరిష్కారం**

గత ఏడాది జూన్ 15 నుంచి ఈ ఏడాది డిసెంబర్ 1వ తేదీ వరకు రెవెన్యూ శాఖకు 5,28,217 గ్రీవెన్సులు రాగా, వాటిలో 4,55,189 అంటే 86 శాతం గ్రీవెన్సులు పరిష్కారమయ్యాయని అధికారులు తెలిపారు. పరిశీలనలో మరో 73 వేల వరకు గ్రీవెన్సులు ఉన్నాయని, ఎవరైనా అర్జీల పరిష్కారంపై అసంతృప్తి వ్యక్తం చేస్తే... ఆ ఫిర్యాదులను తిరిగి ఓపెన్ చేస్తున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. అలాగే జూన్ 2024 నుంచి ఇప్పటివరకు 22ఏ జాబితా నుంచి తమ భూముల వివరాలు తప్పించాలని కోరుతూ 6,846 దరఖాస్తులు దాఖలు కాగా... ఎక్స్ సర్వీస్‌మెన్, రాజకీయ బాధితులు, స్వాతంత్ర్య సమరయోధులు, 1954 కంటే ముందు అసైన్డ్ భూములు కలిగిన వాళ్ల భూములు మాత్రం 22ఏ నుంచి తొలిగించనున్నట్టు అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు.

## అపరిశుభ్రతే అసలు జబ్బు...

కాజ్ ఆఫ్ డెత్‌పై పరిశీలన జరిపామని... స్క్రబ్ టైఫస్ వల్లనే చనిపోయారని ఎక్కడా నిర్ధారణ కాలేదని అధికారులు వివరించారు. ఇతర ఆరోగ్య సమస్యలు, మల్టీ ఆర్గాన్ ఫెయిల్యూర్ కారణంగా ఆ 9 మంది చనిపోయినట్లు అధికారులు సీఎంకు తెలియజేశారు. ప్రజలు స్క్రబ్ టైఫస్ భారిన పడకుండా తీసుకోవాల్సిన చర్యలపై విస్తృతంగా ప్రచారం చేస్తున్నామని...వ్యాధి ఉన్న ప్రాంతాల్లో ప్రత్యేక వైద్య బృందాలతో పరీక్షలు నిర్వహిస్తున్నామని అధికారులు తెలిపారు. దేశంలో అన్ని రాష్ట్రాల్లో స్క్రబ్ టైఫస్ ప్రభావం ఉందని... ఈ వ్యాధికి సంబంధించిన కేసుల్లో ఏపీ 8వ స్థానంలో ఉందని తెలిపారు. తమిళనాడు, ఒడిస్సాలలో 7 వేలు చొప్పున కేసులు ఉన్నాయని వివరించారు. దీనిపై ముఖ్యమంత్రి మాట్లాడుతూ.....స్క్రబ్ టైఫస్‌ను నివారించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై విస్తృత ప్రచారం నిర్వహించాలని సూచించారు. ఇదే సమయంలో జాతీయ, అంతర్జాతీయ నిపుణులతో ప్రత్యేక టాస్క్ ఫోర్స్ ఏర్పాటు చేయాలని సీఎం ఆదేశించారు. ఈ టాస్క్ ఫోర్స్ క్షేత్రస్థాయిలో పర్యటన ద్వారా ఇచ్చే నివేదికను అమలు చేయడంతో వ్యాధిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని సూచించారు.

**48 శాతం తగ్గిన సీజనల్ వ్యాధులు**

రాష్ట్రంలో సీజనల్ వ్యాధుల నివారణకు తీసుకుంటున్న చర్యలను అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. రాష్ట్ర వ్యాప్తంగా గత ఏడాది కాలంగా తీసుకున్న ముందస్తు చర్యలతో సీజనల్ వ్యాధులు 48 శాతం మేర తగ్గినట్లు తెలిపారు. 2024 సంవత్సరంలో 5,555 డెంగ్యూ కేసులు రాగా....ఈ ఏడాది జనవరి నుంచి ఇప్పటి వరకు 2,452 కేసులు మాత్రమే వచ్చాయన్నారు. ఈ మేరకు డెంగ్యూ కేసులు 56 శాతం తగ్గాయని తెలిపారు. గత ఏడాది 7,871 మంది మలేరియా బారినపడగా.....ఈ ఏడాది 7,010కి మలేరియా సోకిందన్నారు. మలేరియా కేసుల్లో 11 శాతం తగ్గుదల కనిపించదని వివరించారు. చికున్ గున్యా గత ఏడాది 266 కేసులు రాగా...ఈ ఏడాది 142 వచ్చాయని, చికున్ గున్యా కేసులు 46.5 శాతం తగ్గినట్లు అధికారులు వివరించారు. జపనీస్ ఎన్సెఫాలిటిస్ (%జీఈ%) కేసులు 11 నుంచి 2కు తగ్గినట్లు తెలిపారు. పరిశుభ్రత పెంపు, సీజనల్ వ్యాధులపై నిరంతర ప్రచారం, విస్తృత స్థాయిలో పరీక్షలు నిర్వహించడం, ముందు జాగ్రత్తలు కారణంగా సీజనల్ వ్యాధులు 48 శాతం మేరకు తగ్గినట్లు అధికారులు సీఎంకు వివరించారు.

**అపరిశుభ్రతే అసలు జబ్బు....ప్రజల్లో చైతన్యం పెంచాలి**

అనంతరం సీఎం చంద్రబాబు మాట్లాడుతూ....అన్ని శాఖల సమన్వయంతో సీజనల్ వ్యాధులను సున్నా స్థాయికి తీసుకురావాలన్నారు. అంతా కలిసి పనిచేస్తే ఈ లక్ష్యాన్ని చేరుకోవచ్చని సీఎం తెలిపారు. సమాజంలో అతిపెద్ద జబ్బు అపరిశుభ్రతే అని....దీన్ని మార్చగలిగితే అనేక వ్యాధులను దూరం చేయవచ్చని సీఎం అన్నారు. అనేక వ్యాధులకు కారణమైన అపరిశుభ్రతను దూరం చేయాలని, ప్రజల్లో నిరంతరం చైతన్యం నింపాలన్నారు. మలేరియా, డెంగ్యూ, చికెన్ గున్యా వంటి వ్యాధుల నివారణకు మరింత పకడ్బందీగా చర్యలు చేపట్టాలని అధికారులను సీఎం ఆదేశించారు. సమీక్షలో వైద్యారోగ్య శాఖ సెక్రటరీ సౌరబ్ గౌర్, వైద్యారోగ్యం, కుటుంబ సంక్షేమ శాఖ కమిషనర్ వీరపాండ్యన్, ఎన్టీఆర్ వైద్యసేవ సీఈవో దినేష్ కుమార్, ఏపీఎంఎస్ఐడీసీ ఛైర్మన్ గిరీశా పాల్గొన్నారు.

## భూ వివాద రహిత రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్

సమీక్షా సమావేశం జరిగిందని, ఈ సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కృత్రిమ మేథ సహకారంతో రెవెన్యూ శాఖలో జీరో ఎర్రర్ ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. గతంలో 7,600 గ్రామాల్లో చేసిన రీ సర్వేలో జరిగిన తప్పులను ఈ ఏడాదిన్నర కాలంలో సరిదిద్దామన్నారు. రీ సర్వే 2.0 ను 2027 జనవరి నాటికి కల్లా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో రీ సర్వే ప్రహసనంలా మార్చారని, ఆ సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో మ్యూటేషన్ ప్రారంభించామని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 1.74 లక్షల ఆటో మ్యూటేషన్ లు నమోదు అయినట్లు తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆన్ లైన్ లో ఆటో మ్యూటేషన్ జరిగి ఆయా డాక్యూమెంట్స్ రిజిస్ట్రర్ పోస్ట్ లో సదరు భూ యజమానికి చేరే విధంగా కార్యాచరణ రూపకల్పన చేశామన్నారు. కొత్త పాస్ పుస్తకాల జారీలో టెండర్ నిబంధనల కారణంగా ఆలస్యమౌతోందని, ఇక నుండి త్వరగా పాస్ పుస్తకాలు జారీ చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఖాళీగా ఉన్న జేసీ పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేయనున్నామన్నారు. రెవెన్యూ సమస్యలను ఏడాది కాలవ్యవధి లోగా పూర్తిగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్లపై బాధ్యత పెడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది కాలం పాటు వీరు రెవెన్యూ సమస్యల పరిష్కారంపైనే పని చేస్తారని చెప్పారు. 22ఏ జాబితాను క్లారిఫై చేసి ప్రభుత్వం, కోర్టులు జరిపిన వేలంలో కొనుకున్న భూములను ఆ జాబితా నుండి తొలగిస్తామని చెప్పారు. ఫ్రీహెూల్డ్ భూముల రాష్ట్రంలో 36 లక్షల ఎకరాలు ఉండాలని, అయితే నేడు లెక్కలోకి వస్తుంది కేవలం 11లక్షల ఎకరాలు మాత్రమే అని అన్నారు. రెండు నెలల్లో ఫ్రీహెూల్డ్ భూముల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు.

పేదలకు మంచి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి అనగాని అన్నారు. కులధృవీకరణ పత్రాలు ఆధార్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు. 2.77కోట్ల కులధృవీకరణ పత్రాలు ఇప్పటి వరకు జారీ చేయడం జరిగిందన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 86 శాతం పరిష్కరించామని, మిగిలిన 14 శాతం త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రతి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నామన్నారు.

ఈనాం భూముల పరిష్కారానికి రెవెన్యూ, ఎండోమెంట్ శాఖలు సమన్వయంతో పనిచేసి 45 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశించామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. రెవెన్యూ శాఖలో ప్రతి సమస్యను పరిష్కరించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. ఇక రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో అమలు చేయబడుతున్న రిజిస్ట్రేషన్ విదానాలను అధ్యయనం చేసి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయనున్నామని తెలిపారు. పాస్ పోర్ట్ సేవా కేంద్రాల వలే రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటు పై సమాలోచన చేస్తున్నామన్నారు. భూ యజమానులందరూ జాయింట్ ఎల్పీఎమ్ లను వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 2 లక్షల జాయింట్ ఎల్పీఎమ్ఎస్ లు ఉన్నాయని, వారిలో అవగాహన పెంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

అన్ని చర్యలను కూటమి ప్రభుత్వం చేపట్టినట్లు రాష్ట్ర రెవెన్యూ, స్టాంపులు మరియు రిజిస్ట్రేషన్ శాఖామాత్యులు అనగాని సత్య ప్రసాద్ పేర్కొన్నారు. రాష్ట్ర సచివాలయంలోని ప్రచార విభాగంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రెవెన్యూ శాఖలో సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ నారా చంద్రబాబు నాయుడు ఆధ్వర్యంలో రెవెన్యూ శాఖ పై సమీక్షా సమావేశం జరిగిందని, ఈ సమీక్షలో పలు నిర్ణయాలు తీసుకోవడం జరిగిందన్నారు. కృత్రిమ మేథ సహకారంతో రెవెన్యూ శాఖలో జీరో ఎర్రర్ ధ్యేయంగా ముందుకు వెళుతున్నామన్నారు. గతంలో 7,600 గ్రామాల్లో చేసిన రీ సర్వేలో జరిగిన తప్పులను ఈ ఏడాదిన్నర కాలంలో సరిదిద్దామన్నారు. రీ సర్వే 2.0 ను 2027 జనవరి నాటికి కల్లా పూర్తి చేయాలని నిర్ణయించడం జరిగిందన్నారు. గత ప్రభుత్వ హాయాంలో రీ సర్వే ప్రహసనంలా మార్చారని, ఆ సమస్యలన్నీ పరిష్కరించుకుంటూ ముందుకు వెళుతున్నామన్నారు. అర్బన్, గ్రామీణ ప్రాంతాల్లో ఆటో మ్యూటేషన్ ప్రారంభించామని, గ్రామీణ ప్రాంతాల్లో ఇప్పటికే 1.74 లక్షల ఆటో మ్యూటేషన్ లు నమోదు అయినట్లు తెలిపారు. భూమి రిజిస్ట్రేషన్ జరిగిన వెంటనే ఆన్ లైన్ లో ఆటో మ్యూటేషన్ జరిగి ఆయా డాక్యూమెంట్స్ రిజిస్ట్రర్ పోస్ట్ లో సదరు భూ యజమానికి చేరే విధంగా కార్యాచరణ రూపకల్పన చేశామన్నారు. కొత్త పాస్ పుస్తకాల జారీలో టెండర్ నిబంధనల కారణంగా ఆలస్యమౌతోందని, ఇక నుండి త్వరగా పాస్ పుస్తకాలు జారీ చేసేలా రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశించినట్లు మంత్రి తెలిపారు.

ప్రత్యేకంగా రెవెన్యూ సమస్యల పరిష్కారానికి రాష్ట్రంలోని 26 జిల్లాల్లో ఖాళీగా ఉన్న జేసీ పోస్టులను వారం రోజుల్లో భర్తీ చేయనున్నామన్నారు. రెవెన్యూ సమస్యలను ఏడాది కాలవ్యవధి లోగా పూర్తిగా పరిష్కరించాలని జాయింట్ కలెక్టర్లపై బాధ్యత పెడుతున్నామని చెప్పారు. ఈ ఏడాది కాలం పాటు వీరు రెవెన్యూ సమస్యల పరిష్కారంపైనే పని చేస్తారని చెప్పారు. 22ఏ జాబితాను క్లారిఫై చేసి ప్రభుత్వం, కోర్టులు జరిపిన వేలంలో కొనుకున్న భూములను ఆ జాబితా నుండి తొలగిస్తామని చెప్పారు. ఫ్రీహెూల్డ్ భూముల రాష్ట్రంలో 36 లక్షల ఎకరాలు ఉండాలని, అయితే నేడు లెక్కలోకి వస్తుంది కేవలం 11లక్షల ఎకరాలు మాత్రమే అని అన్నారు. రెండు నెలల్లో ఫ్రీహెూల్డ్ భూముల సమస్యలను ఖచ్చితంగా పరిష్కరిస్తామని తెలిపారు.

పేదలకు మంచి చేసే ప్రభుత్వం కూటమి ప్రభుత్వమని మంత్రి అనగాని అన్నారు. కులధృవీకరణ పత్రాలు ఆధార్ తో అనుసంధానం చేస్తున్నామన్నారు. 2.77కోట్ల కులధృవీకరణ పత్రాలు ఇప్పటి వరకు జారీ చేయడం జరిగిందన్నారు. పీజీఆర్ఎస్ ద్వారా వచ్చిన దరఖాస్తుల్లో 86 శాతం పరిష్కరించామని, మిగిలిన 14 శాతం త్వరలో పరిష్కరిస్తామన్నారు. ప్రతి గురువారం రాష్ట్రంలోని అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి భూ సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తున్నామన్నారు.

ఈనాం భూముల పరిష్కారానికి రెవెన్యూ, ఎండోమెంట్ శాఖలు సమన్వయంతో పనిచేసి 45 రోజుల్లోనే నివేదిక ఇవ్వాలని ఆదేశించామని మంత్రి అనగాని సత్య ప్రసాద్ తెలిపారు. రెవెన్యూ శాఖలో ప్రతి సమస్యను పరిష్కరించాలన్న ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు నిబద్ధతతో పనిచేస్తున్నామన్నారు. ఇక రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలోని పలు రాష్ట్రాలతో పాటు ఇతర దేశాల్లో అమలు చేయబడుతున్న రిజిస్ట్రేషన్ విదానాలను అధ్యయనం చేసి, అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా రాష్ట్ర రిజిస్ట్రేషన్ శాఖను ప్రక్షాళన చేయనున్నామని తెలిపారు. పాస్ పోర్ట్ సేవా కేంద్రాల వలే రిజిస్ట్రేషన్ కార్యాలయాల ఏర్పాటు పై సమాలోచన చేస్తున్నామన్నారు. భూ యజమానులందరూ జాయింట్ ఎల్పీఎమ్ లను వెంటనే సబ్ డివిజన్ చేయించుకోవాలని ఆయన కోరారు. రాష్ట్రంలో 2 లక్షల జాయింట్ ఎల్పీఎమ్ఎస్ లు ఉన్నాయని, వారిలో అవగాహన పెంచాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చామన్నారు.

# పూర్వోదయ పథకంతో ఏపీకి ఉషోదయం




- **మూడు ప్రాంత్రాల సమగ్ర అభివృద్ధికి కార్యాచరణ**
- **సీమలో 20 లక్షల ఎకరాల్లో ఉద్యాన సాగులక్ష్యం**
- **సాగునీరు, మౌలిక వసతుల ప్రాజెక్టులకూ నిధుల వినియోగం**
- **పూర్వోదయ పథకం ప్రతిపాదనలపై సమీక్షలో సీఎం చంద్రబాబు**

**అమరావతి / జనసాక్షి**

పూర్వోదయ పథకం కింద రాష్ట్రానికి వచ్చే నిధులతో మూడు ప్రాంతాల అభివృద్ధికి సత్వరం ప్రతిపాదనలు రూపొందించాలని ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అధికారులను ఆదేశించారు. ఈ నిధులు సాగునీటి ప్రాజెక్టులు, ఉద్యానపంటల విస్తరణ, గ్రామీణ రహదారులు వంటి మౌలిక వసతుల కల్పనకు వినియోగించేలా ప్రణాళికలు ఉండాలని సీఎం సూచించారు. సచివాలయంలో పూర్వోదయ, సాగునీటి ప్రాజెక్టులపై అధికారులతో మంగళవారం సీఎం సమీక్షించారు. ప్రకాశం సహా, రాయలసీమలోని 82 క్లస్టర్లలో ఉద్యాన పంటల కేంద్రంగా అభివృద్ధి... 20 లక్షల ఎకరాల్లో ఉద్యానవన పంటలను విస్తరించేలా చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి నిర్దేశించారు. పూర్వోదయ స్కీమ్‌లో భాగంగా రూ.40 వేల కోట్లు వివిధ ప్రాజెక్టులను చేపట్టేందుకు ప్రతిపాదనలు సిద్ధం చేయాలని సూచించారు. ఇందులో రూ.20 వేల కోట్లు సాగునీటి ప్రాజెక్టులకు, మిగిలిన రూ.20 వేల కోట్లతో మౌలిక వసతుల ప్రాజెక్టులు చేపట్టాల్సి ఉందని... అందుకు అనుగుణంగా కార్యాచరణ ఉండాలన్నారు. ఇందులో రూ.5 వేల కోట్లతో ప్రత్యేకం గ్రామీణ రహదారులు నిర్మించి... జాతీయ రహదారులు, రాష్ట్ర రహదారులతో అనుసంధానం చేయాలని సీఎం సూచించారు. అలాగే, ప్రకాశం, రాయలసీమ పరిధిలో మొత్తం 23 మేజర్, మీడియం సాగునీటి ప్రాజెక్టులు, 1,021 చెరువులను పూర్తి చేయటం ద్వారా ఉద్యాన పంటలకు నీరందించేలా కార్యాచరణ చేపట్టాలన్నారు.

**త్వరలో పోలవరం-నల్లమల సాగర్ పనులు**

రూ.58,700 కోట్లతో పోలవరం - నల్లమల సాగర్ ప్రాజెక్టుల అనుసంధానంపైనా చర్చించారు. దీంతో నెల్లూరు, ప్రకాశం జిల్లాల్లో కొత్తగా 7 లక్షల ఎకరాల ఆయకట్టుకు సాగునీరు అందించే అవకాశం ఉంటుందని అధికారులు అన్నారు. మరో 6 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ, 60 లక్షల మందికి తాగునీరు అందుతుందని వివరించారు. అలాగే పారిశ్రామిక అవసరాల కోసం 20 టీఎంసీల నీటిని కేటాయించే వీలుందన్నారు. ఇందుకు సంబంధించి త్వరలోనే పనులు మొదలు పెట్టాలని సీఎం ఆదేశించారు. పోలవరం ప్రాజెక్టు నుంచి 200 టీఎంసీల గోదావరి వరద జలాలను బొల్లాపల్లి, నల్లమల సాగర్‌లకు... అలాగే, నాగార్జున సాగర్ నుంచి 50 టీఎంసీల కృష్ణా వరద జలాలను బొల్లాపల్లికి తరలించే యోచన చేయాలని ముఖ్యమంత్రి అధికారులతో అన్నారు.

**ఉత్తరాంధ్రలోనూ ఉద్యాన పంటలు**

ఉత్తరాంధ్రలో సాగు నీటి ప్రాజెక్టుల నిర్మాణాన్ని వేగవంతం చేయాలని చెప్పిన ముఖ్యమంత్రి... ఇందుకోసం రూ.5 వేల కోట్లతో వివిధ ప్రాజెక్టుల పూర్తికి ప్రతిపాదనలు సిద్ధం చేయాలన్నారు. ఉత్తరాంధ్ర జిల్లాలు ఆయిల్ పామ్‌కు, ఇతర ఉద్యాన పంటలకు అనుకూలమని.... ఉత్తరాంధ్రలోని ఏజెన్సీ జిల్లాల్లో నేచురల్, ఆర్గానిక్ ఫార్మింగ్‌ను ప్రోత్సహించాలని సీఎం సూచించారు. రూ.169 కోట్లతో వంశధార-నాగావళి, చంపావతి నదుల అనుసంధానం చేపట్టేలా కార్యాచరణ చేపట్టాలన్నారు. హిరమండలం రిజర్వాయర్, నారాయణపురం ఆనకట్టను అనుసంధానించటం ద్వారా 5 వేల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరిచ్చేందుకు వీలుంటుంది. సమీక్షకు ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్, జలవనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు వివిధ శాఖల ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# వివక్ష, పేదరిక నిర్మూలనే ధ్యేయం

- విద్య, వ్యవసాయ, కమ్యూనికేషన్ రంగాలకు అధిక ప్రాధాన్యం
- తెలంగాణ రైజింగ్ సమ్మిట్‌లో రేవంత్ రెడ్డి
- రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు హామీలు

హైదరాబాద్ / జనసాక్షి

తెలంగాణలో వివక్ష, పేదరికాన్ని నిర్మూలించడమే తమ ప్రజా ప్రభుత్వ ధ్యేయమనీ, విద్య, వ్యవసాయ, కమ్యూనికేషన్ రంగాలకు అధిక ప్రాధాన్యం ఇస్తూ అభివృద్ధి పథంలో ముందుకు సాగుతామని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. తెలంగాణ సుస్థిర, సమ్మిళత అభివృద్ధికి బాటలు వేసేలా తెలంగాణ రైజింగ్-2047 విజన్ డాక్యుమెంట్ దార్శనిక పత్రంగా ఉపయోగపడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఫ్యూచర్ సిటీలో తెలంగాణ రైజింగ్ గ్లోబల్ సమ్మిట్-2047 ముగింపు సభ మంగళవారంజరిగింది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణారావు అధ్యక్షతన జరిగిన ఈ సభలో డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క, నీతి ఆయోగ్ వైస్ చైర్మన్ సుమన్‌బెర్రి, ఆర్‌బిఐ మాజీ గవర్నర్లు దువ్వూరి సుబ్బారావు, రఘురాం రాజన్, ఎస్టీమ్ గ్లోబల్ గెస్ట్ సర్ టోనీబ్లెయర్, మహీంద్రా గ్రూప్ చైర్మన్ మహీంద్రా ఆనంద్, ఆర్థిక వేత్త అరవింద్ సుబ్రమణ్యం, కార్తిక్ మురళీధరన్, సినీనటుడు చిరంజీవి, ఆన్‌లైన్‌లో ప్రేమ్‌జీ వాసవ్ తదితరులు హాజరయ్యారు. రెండు రోజుల సమ్మిట్‌లో రూ.5.75 లక్షల కోట్ల పెట్టుబడులకు పారిశ్రామికవేత్తలు హామీ ఇచ్చారని అధికార వర్గాలు తెలిపాయి.

ముగింపు సభలో సిఎం రేవంత్ మాట్లాడుతూ..విజన్ డాక్యుమెంట్ రూపకల్పనకు ఆన్‌లైన్‌లో నాలుగు లక్షల మంది తమ విలువైన సలహాలు, సూచనలు రాష్ట్ర ప్రభుత్వానికి ఇచ్చారని తెలిపారు. తెలంగాణ మట్టికి గొప్ప చైతన్యం ఉందని తెలిపారు. జల్, జంగిల్, జమీన్ నినాదంతో కొమ్రంభీం, ఆ తర్వాత భూమి కోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరీ విముక్తి కోసం వేలాది మంది పోరాటాలు చేసిన గడ్డ ఇది అని గర్వంగా చెప్పారు. స్వేచ్ఛ, సమానత్వం, సామాజిక న్యాయం, సమాన అవకాశాల కోసం తెలంగాణ ప్రజలు ఆశతో ఎదురుచూస్తున్నారన్నారు. దేశంలో 2.9 శాతం జనాభాగా ఉన్న తెలంగాణ రాష్ట్రం ఐదు శాతం జిడిపిని అందిస్తుందన్నారు. తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ తొలుత విద్య, వ్యవసాయ రంగాలకు ప్రాధాన్యత ఇచ్చారని గుర్తుచేశారు. ఇప్పుడున్న ప్రముఖ యూనివర్సిటీలు, ప్రముఖ ప్రాజెక్టులను ఏర్పాటు చేశారని వివరించారు. అదే దారితో తమ ప్రభుత్వం కూడా విద్య, ఇరిగేషన్‌తో పాటు కమ్యూనికేషన్ రంగానికి కూడా ప్రాధాన్యం ఇవ్వాలని గుర్తించిందన్నారు. చైనా, జపాన్, కొరియా, సింగపూర్ దేశాల్లో అభివృద్ధే తమకు రోల్‌మోడల్ అని చెప్పారు. ప్రజల సంక్షేమానికి, అభివృద్ధికి సమ ప్రాధాన్యం ఇస్తామని తెలిపారు. భారతీయుల ఆయు ప్రమాణం 73 ఏండ్లుగా ఉన్నదంటే దానికి నెహ్రూ తీసుకొచ్చిన విధానాలే కారణమని చెప్పారు. ఇంటిగ్రేటెడ్ స్కూళ్లను వంద నియోజకవర్గాల్లో ఏర్పాటు చేస్తున్నామనీ, ఒక్కోదాన్ని 25 ఎకరాల్లో నిర్మిస్తున్నామని తెలిపారు. విద్యపై వెచ్చించే దాన్ని పెట్టుబడిగా కాకుండా రాబడిగా చూస్తున్నామన్నారు. ఉన్నత చదువులు చదివిన వారిలోనూ స్కిల్స్ లేకపోవడం పట్ల ఆవేదన వ్యక్తం చేశారు. విద్యతో పాటు వారిలో స్కిల్స్ పెంచే దిశగా తమ ప్రభుత్వం పనిచేస్తుందని హామీనిచ్చారు. 140 కోట్ల ప్రజానీకమున్న మన దేశానికి ఒలింపిక్స్‌లో ఒక్క గోల్డ్‌మెడల్ కూడా రాకపోవడం తనను కలిచివేసిందన్నారు. క్రీడలను కూడా ప్రోత్సహించాల్సిన అవసరముందని తెలిపారు.




మిర్చి పంటలో తెగుళ్లపై

# అత్యవసర చర్యలు ప్రారంభించండి

- ఉద్యానవన శాఖ అధికారులను ఆదేశించిన వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు



అమరావతి / జనసాక్షి

మిర్చి పంటపై విస్తృతంగా కనిపిస్తున్న నల్ల తామర పురుగు దాడిపై రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు సీరియస్‌గా స్పందించారు. విజయవాడ క్యాంప్ కార్యాలయం నుండి ఉద్యానవన శాఖ డైరెక్టర్ డా. కే. శ్రీనివాసులతో ఫోన్ ద్వారా మాట్లాడిన మంత్రి, ప్రస్తుత పరిస్థితులపై పూర్తి నివేదికను వెంటనే అందించాలని ఆదేశించారు. రైతులకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణ నివారణ చర్యలు చేపట్టాలని, పురుగు ప్రభావం ఉన్న ప్రాంతాలకు శాస్త్రవేత్తలను వెంటనే క్షేత్రస్థాయికి పంపాలని మంత్రి స్పష్టం చేశారు. మందుల పిచికారీపై శాస్త్రీయ సూచనలు, సాంకేతిక సలహాలను రైతులకు అందించేందుకు ప్రత్యేక బృందాలు పని చేయాలని సూచించారు. 2021 నుంచి రాష్ట్రంలోని అనేక జిల్లాల్లో మిరప పంటపై నల్ల తామర పురుగు దాడి జరుగుతుండటంతో, ఈ సమస్యపై గ్రామస్థాయి అవగాహన కార్యక్రమాలు, రైతు సేవా కేంద్రాల ద్వారా శిక్షణలు నిర్వహించాలని మంత్రి ఆదేశించారు. ఉద్యాన శాఖ సిబ్బందితో పాటు వైఎస్సార్ ఉద్యాన విశ్వవిద్యాలయం శాస్త్రవేత్తలు క్షేత్ర సందర్శనలు చేపట్టి రైతులకు ప్రత్యక్ష మార్గదర్శకత్వం అందించాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నివారణ చర్యలు, అవగాహన కార్యక్రమాలు జరుగుతున్నాయని, ప్రత్యేక కార్యక్రమాలను ఇప్పటికే అమలు చేస్తున్నామని హార్టికల్చర్ డైరెక్టర్ మంత్రి అచ్చెన్నాయుడికి వివరించారు. రైతుల ప్రయోజనాల కోసం ప్రభుత్వం అత్యవసర చర్యలు తీసుకుంటుందని మంత్రి వెల్లడించారు.

**నివారణ మార్గాలు**

ఈ పురుగు నివారణకు డా వై.యస్.ఆర్ విశ్వ విద్యాలయం వారు సూచించిన సమగ్ర యాజమాన్య పద్ధతులను పాటించాలి. 1. వేసవిలో లోతు దుక్కులు చేసుకోవాలి. 2. ఎకరాకి 200 కేజీల వేప చెక్కను చివరి దుక్కులో వేసుకోవాలి. 3. సిఫారుసు చేసిన మోతదులోనే ఎరువులు వేసుకోవాలి. 4. పంట మార్పిడి చేయాలి. 5. పచ్చిరోట్ట పైరును వేసుకోవాలి. 6. రైతులు సామూహికంగా ఎకరానికి 40 నుంచి 50 నీలి రంగు జిగురు అట్టలను పెట్టుకోవాలి. 7. వేప సంబందిత పురుగు మందులైన వేప నూనే (10,000 పి.పి.యం.- 1 మి.లీ లీటరు నీటికి లేదా 1500 పి.పి.యం లేదా 3000 పి.పి.యం 2 మి.లీ. 1 లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. 8. సిఫారుసు చేసిన పురుగు మందులైన బ్రోఫ్లనిలైడ్ 20 ఎస్.సి. 34 మి.లీ., లేదా ఫ్లక్సామెటామైడ్ 20 ఈ.సి. 160 మి.లీ., లేదా ఫిప్రానిల్ 80% డబ్ల్యు .జి. 40 గ్రా., లేదా స్పైరో టెట్రామాట 15.30% ఓ.డి. 200 మి.లీ. చొప్పున 1 ఎకరానికి పిచికారి చేయాలి. వాడిన పురుగు మందునే మరల వాడకుండా మార్చి మార్చి పిచికారి చేయాలి. విచక్షణా రహితంగా తక్కువ వ్యవధిలో సిఫారుసు చేయని పురుగు మందులను వాడరాదని ఉద్యానవన శాఖ డైరెక్టర్ శ్రీనివాసులు తెలిపారు.

# తిరుమలలో ఏఐ టెక్నాలజీ..

## శ్రీవారి దర్శనం ఇక మరింత సులభం

- తిరుమలలో అందుబాటులోకి ఏఐ ఆధారిత ఐసీసీసీ కేంద్రం
- శ్రీవారి భక్తుల దర్శన సమయాన్ని తగ్గించడమే ప్రధాన లక్ష్యం
- క్యూలైన్లు, అన్నప్రసాదాల నిర్వహణలో ఆధునిక సాంకేతికత
- ఫేస్ రికగ్నిషన్ కెమెరాలతో భద్రతను పటిష్ఠం చేస్తున్న టీటీడీ

తిరుపతి, / జనసాక్షి

శ్రీవారి దర్శనానికి విచ్చేసే భక్తులకు మరింత మెరుగైన, వేగవంతమైన సేవలు అందించేందుకు టీటీడీ ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకుంది. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (%ూ×%) ఆధారిత ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ సెంటర్‌ను (ఐసీసీసీ) అందుబాటులోకి తెచ్చింది. ఇటీవలే బ్రహ్మోత్సవాల సందర్భంగా సీఎం చంద్రబాబు ఈ కేంద్రాన్ని లాంఛనంగా ప్రారంభించారు. ఈ కొత్త వ్యవస్థ ద్వారా వైకుంఠం క్యూకాంప్లెక్స్‌లలో భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తారు. ఏ కంపార్ట్‌మెంట్‌లో భక్తులు ఎంతసేపటి నుంచి వేచి ఉన్నారనే వివరాలను ఏఐ టెక్నాలజీతో గుర్తిస్తారు. ఎక్కువసేపు నిరీక్షిస్తున్న వారికి ప్రాధాన్యతనిచ్చి, వారిని త్వరగా దర్శనానికి పంపేలా చర్యలు తీసుకుంటారని టీటీడీ అదనపు ఈవో వెంకయ్య చౌదరి, సీవీఎస్‌వో మురళీకృష్ణ వివరించారు. భక్తులు క్యూలైన్‌లోకి ప్రవేశించినప్పటి నుంచి దర్శనం పూర్తయ్యే వరకు పూర్తి



సమాచారం డాష్‌బోర్డులో కనిపిస్తుంది. దర్శనమే కాకుండా, అన్నప్రసాదాల వితరణను కూడా ఈ కేంద్రం సమర్థవంతంగా నిర్వహిస్తుంది. ఎంతమంది భక్తులకు అన్నప్రసాదం అందించారు, ఇంకా ఎంతమందికి అవసరం అనే వివరాలను తెలుసుకుని, అందుకు అనుగుణంగా ఏర్పాట్లు చేస్తుంది. భద్రతను పెంచేందుకు 250 ఫేస్ రికగ్నిషన్ కెమెరాలను (%ఫీ=జ%) కొనుగోలు చేయనున్నారు. నేర చరిత్ర ఉన్నవారి డేటాను దీనికి అనుసంధానం చేసి, అనుమానితులను సులువుగా గుర్తించేలా చర్యలు తీసుకుంటున్నారు. అలాగే తిరుమలకు వచ్చే వాహనాల సమాచారాన్ని పర్యవేక్షిస్తూ, కాలుష్య నియంత్రణకు పాత వాహనాలను నిలిపివేయనున్నారు. ఈ ప్రాజెక్టు కోసం ఇప్పటికే రూ.16 కోట్లు ఖర్చు చేయగా, మొత్తం ప్రాజెక్టు వ్యయం రూ.30 కోట్లకు చేరుతుందని అంచనా. ఏడుగురు దాతలు ఈ కేంద్రం నిర్మాణానికి సహకారం అందించారు. ఏడాది పాటు దీని నిర్వహణ బాధ్యతలను కూడా వారే చూసుకోనున్నారు. మొత్తం మీద భక్తులకు ఈ ఆధునిక సాంకేతికతతో తిరుమలలో పారదర్శకమైన, సమర్థవంతమైన సేవలు అందించాలని టీటీడీ లక్ష్యంగా పెట్టుకుంది.

జన సాక్షి



# ఐపీఎల్ వేలంలో ఆ ఇద్దరు బరిలోకి దిగితే
# కాసులు కురవాల్సిందే!

**చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ అత్యధిక పర్స్ వాల్యూతో మినీ వేలంలోకి వస్తుండటంతో.. దాదాపుగా పెద్ద ఆటగాళ్లను వీరు లాక్కునేలా కనిపిస్తున్నారు. అటు ఇద్దరికీ ఆల్‌రౌండర్ అవసరం ఉంది కాబట్టి.. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్, అలాగే సఫారీ ఆల్‌రౌండర్ డేవిడ్ మిల్లర్‌పై..**

సమయం ఆసన్నమైంది.! మరో వారం రోజుల్లో ఐపీఎల్ మినీ ఆక్షన్ జరగనుంది. ఇప్పటికే ఫ్రాంచైజీలు తమ రిటైన్, రిలీజ్ లిస్టులను విడుదల చేసేశాయి. ముందుగా 1355 ప్లేయర్స్ మినీ ఆక్షన్‌కు తమ పేర్లను నమోదు చేయగా.. చివరికి 350 మంది ఆటగాళ్లను షార్ట్‌లిస్టు చేసింది బీసీసీఐ. ఇదిలా ఉంటే.. ప్రధాన ఆల్‌రౌండర్లు మ్యాక్స్‌వెల్, రస్సెల్ ఈసారి ఐపీఎల్ నుంచి తప్పుకోవడంతో.. ఓ ఇద్దరు ఆటగాళ్లపై భారీగా కాసుల వర్షం కురిసేలా కనిపిస్తోంది. అలాగే సెట్ వైజ్ ప్లేయర్స్ లిస్టు సైతం రిలీజ్ చేశారు. మరి ఆ ప్లేయర్స్ ఎవరెవరో తెలుసా.?

Set-1:(ఓపెనింగ్ బ్యాటర్స్)

డివాన్ కాన్వే, జెక్ ఫ్రాసేర్ మెక్‌గర్క్, కామెరాన్ గ్రీన్, సర్ఫరాజ్ ఖాన్, డేవిడ్ మిల్లర్, పృథ్వీ షా

Set -2:(బ్యాటింగ్ ఆల్‌రౌండర్స్)

గస్ అట్కిన్సన్, వానిందు హసరంగా, దీపక్ హుడా, వెంకటేష్ అయ్యర్, లియాం లివింగ్‌స్టన్, వియమ్ ముల్దర్, రచిన్ రవీంద్ర



Set -3:(వికెట్ కీపర్స్)

ఫిన్ అలెన్, బెయిర్‌స్టో, కేఎస్ భరత్, క్వింటన్ డికాక్, డకెట్, గుర్బాజ్, జమీ స్మిత్

Set -4:(ఫాస్ట్ బౌలర్లు)

కెజ్జీ, ఆకాష్ దీప్, డఫ్ఫీ, ఫారూఖీ, మాట్ హెన్రీ, స్పెన్సర్ జాన్సన్, శివమ్ మావి, నోకియా, పతిరానా

Set - 5:(స్పిన్నర్స్)

రవి బిష్ణోయ్, రాహుల్ చాహర్, అకేల్ హొసేన్, ముజీబ్ రెహ్మాన్, తీక్షనా

Set - 6:(బౌలింగ్ ఆల్‌రౌండర్లు)

ఆర్య దేశాయ్, దుల్, అభినవ్ మనోహర్, అన్మోల్‌ప్రీత్ సింగ్, అథర్వ, అభినవ్ తేజ్రానా

అటు చెన్నై సూపర్ కింగ్స్, కోల్‌కతా నైట్ రైడర్స్ అత్యధిక పర్స్ వాల్యూతో మినీ వేలంలోకి వస్తుండటంతో.. దాదాపుగా పెద్ద ఆటగాళ్లను వీరు లాక్కునేలా కనిపిస్తున్నారు. అటు ఇద్దరికీ ఆల్‌రౌండర్ అవసరం ఉంది కాబట్టి.. ఆస్ట్రేలియా ఆల్‌రౌండర్ కామెరాన్ గ్రీన్, అలాగే సఫారీ ఆల్‌రౌండర్ డేవిడ్ మిల్లర్‌పై కాసుల వర్షం కురిసే అవకాశం ఉందని క్రికెట్ విశ్లేషకులు అంటున్నారు. అటు కామెరాన్ గ్రీన్ ఆక్షన్‌లో బిగ్ ప్రైజ్‌కు అమ్ముడయ్యే అవకాశం ఉందని టాక్.

# టీ20 ఇంటర్నేషనల్స్‌లో ప్రపంచ రికార్డ్
## సౌతాఫ్రికా టీ20 సిరీస్ ముందు అభిషేక్ శర్మ సంచలనం

**భారత్, సౌతాఫ్రికా మధ్య టీ20 సిరీస్ కటక్‌లో ప్రారంభం కానుంది. అయితే ఈ సిరీస్‌కు ముందే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ తన బ్యాటింగ్‌తో ప్రపంచ రికార్డు సృష్టించాడు. అతను చేసిన ఈ విధ్వంసం ముందు ప్రపంచంలోని ఇతర బ్యాట్స్‌మెన్‌ల రికార్డులు వెనకబడిపోయాయి.**



భారత్, సౌతాఫ్రికా మధ్య టీ20 సిరీస్ కటక్‌లో ప్రారంభం కానుంది. అయితే ఈ సిరీస్‌కు ముందే టీమిండియా ఓపెనర్ అభిషేక్ శర్మ తన బ్యాటింగ్‌తో ప్రపంచ రికార్డు సృష్టించాడు. అతను చేసిన ఈ విధ్వంసం ముందు ప్రపంచంలోని ఇతర బ్యాట్స్‌మెన్‌ల రికార్డులు వెనకబడిపోయాయి. ఇంతకీ ఆ సంచలనం ఏంటంటే%ô% టీ20 ఇంటర్నేషనల్ కెరీర్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్‌తో పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్లలో అభిషేక్ శర్మ అగ్రస్థానంలో నిలిచాడు.

అభిషేక్ శర్మ టీ20 ఇంటర్నేషనల్ కెరీర్ గతేడాదినే ప్రారంభమైంది. ఈ ఒక్క సంవత్సరంలోనే అతను పరుగుల కోసం ఎంచుకున్న స్ట్రైక్ రేట్ ప్రపంచంలోనే మరే ఇతర బ్యాట్స్‌మెన్ రికార్డు కంటే ఎక్కువ. అతను 1000 పరుగులు చేసిన బ్యాటర్లలో కానీ, 1000 కంటే తక్కువ పరుగులు చేసిన వారిలో కానీ అందరి కంటే ముందంజలో ఉన్నాడు. అభిషేక్ శర్మ తన 29 %ట%20 ఇంటర్నేషనల్ మ్యాచ్‌లలోని 28 ఇన్నింగ్స్‌లలో 1012 పరుగులు చేశాడు. ఈ క్రమంలో అతను 66 సిక్సర్లు, 96 ఫోర్లు కొట్టాడు. అతని కెరీర్ స్ట్రైక్ రేట్ 189.51 కావడం ఒక అరుదైన ప్రపంచ రికార్డుగా నిలిచింది. అభిషేక్ శర్మ తర్వాత, T20 అంతర్జాతీయ క్రికెట్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగి ఉన్న బ్యాట్స్‌మెన్ ఇస్తోనియాకు చెందిన సాహిల్ చౌహాన్. అయితే అతని పరుగులు ఇంకా 500 మార్కును కూడా దాటలేదు. సాహిల్ చౌహాన్ 22 టీ20 ఇన్నింగ్స్‌లలో 184.23 స్ట్రైక్ రేట్‌తో 479 పరుగులు చేశాడు. ఇక టీ20 ఇంటర్నేషనల్ కెరీర్‌లో 1000 కంటే ఎక్కువ పరుగులు చేసిన బ్యాట్స్‌మెన్‌ల జాబితాలో అభిషేక్ శర్మ తర్వాత అత్యధిక స్ట్రైక్ రేట్ కలిగి ఉన్నది టిమ్ డేవిడ్. అతను 58 ఇన్నింగ్స్‌లలో 168.88 స్ట్రైక్ రేట్‌తో 1596 పరుగులు చేశాడు. ఈ జాబితాలో ఇంగ్లాండ్‌కు చెందిన ఫిల్ సాల్ట్ (168.12) మూడవ స్థానంలో ఉండగా, భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ 164.41 స్ట్రైక్ రేట్‌తో తర్వాతి స్థానంలో ఉన్నాడు. ఇక నేటి సిరీస్‌లో భారత్‌తో తలపడనున్న సౌతాఫ్రికా క్రికెటర్ల విషయానికొస్తే వారి టీ20 ఇంటర్నేషనల్స్‌లో అత్యధిక స్ట్రైక్ రేట్ రైలీ రూసో (159.79) కి ఉంది. అయితే, అతని పరుగులు కూడా ఇంకా 1000 మార్కును దాటలేదు. మరో ముఖ్యమైన ఆటగాడు ఐడెన్ మార్క్రమ్ 58 ఇన్నింగ్స్‌లలో 145.82 స్ట్రైక్ రేట్‌తో 1467 పరుగులు చేశాడు. ఈ లెక్కన సౌతాఫ్రికా బౌలర్లకు అభిషేక్ శర్మ రూపంలో భారీ సవాలు ఎదురుకానుంది.

# అసలు సిసలు పవర్ హిట్టింగ్ అంటే ఇదే..
## సెంచరీతో చెలరేగిపోయిన సాయి సుదర్శన్

**సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 సిరీస్‌లో తొలి నాలుగు మ్యాచ్‌లలో ఒక్క విజయాన్ని మాత్రమే నమోదు చేసి, పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న తమిళనాడు జట్టు, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. త్రిపురపై 61 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, ఝూర?ండ్‌పై 28 పరుగుల తేడాతో ఓడిపోయింది.**



సయ్యద్ ముస్తాక్ అలీ టీ20 సిరీస్‌లో తొలి నాలుగు మ్యాచ్‌లలో ఒక్క విజయాన్ని మాత్రమే నమోదు చేసి, పాయింట్ల పట్టికలో అట్టడుగున ఉన్న తమిళనాడు జట్టు, ఆ తర్వాత అద్భుతంగా పుంజుకుంది. త్రిపురపై 61 పరుగుల తేడాతో గెలిచినప్పటికీ, ఝూర?ండ్‌పై 28 పరుగుల తేడాతో ఓడిపోయింది. దీంతో గ్రూప్‌లో నిలదొక్కుకోవాలంటే సౌరాష్ట్ర జట్టుపై తప్పక గెలవాల్సిన పరిస్థితి ఏర్పడింది.

అహ్మదాబాద్‌లో జరిగిన ఈ మ్యాచ్‌లో సౌరాష్ట్ర టాస్ గెలిచి ముందుగా బ్యాటింగ్ ఎంచుకుంది. ఓపెనర్ విశ్వరాజ్ జడేజా కేవలం 39 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 70 పరుగులు చేసి అద్భుతంగా రాణించాడు. సౌరాష్ట్ర ఇన్నింగ్స్‌లో జడేజాతో పాటు సమర్ జగ్గర్ (42 బంతుల్లో 66), రుషిత్ అహిర్ (11 బంతుల్లో 14) మాత్రమే రెండంకెల స్కోరు చేశారు. మిగతా బ్యాట్స్‌మెన్ సింగిల్ డిజిట్లకే పరిమితమైనా, వీరిద్దరి మెరుపులతో సౌరాష్ట్ర జట్టు 20 ఓవర్లలో 183/8 పరుగులు చేసింది. తమిళనాడు బౌలర్లలో శిలంబరసన్ 4 ఓవర్లలో 30 పరుగులకు 3 వికెట్లు, ఇసాక్కిముత్తు 4 ఓవర్లలో 29 పరుగులకు 2 వికెట్లు తీశారు.

184 పరుగుల లక్ష్యాన్ని ఛేదించడానికి బరిలోకి దిగిన తమిళనాడు జట్టు తరఫున, సాయి సుదర్శన్ అద్భుతమైన ఆటతీరు కనబరిచాడు. గత కొన్ని నెలలుగా ఫామ్‌లో లేని సుదర్శన్, ఈ మ్యాచ్‌లో తన ఫామ్‌ను నిరూపించుకున్నాడు. అతను 55 బంతుల్లో 10 ఫోర్లు, 4 సిక్సర్లతో 101 పరుగులు చేసి చివరి వరకు క్రీజులో నిలిచాడు. ఇతనికి తోడు చివరి దశలో రితిక్ ఈశ్వరన్ (17 బంతుల్లో 29), సన్నీ సింధు (కేవలం 9 బంతుల్లో 30 పరుగులు) కూడా మెరుపులు మెరిపించారు. దీంతో తమిళనాడు జట్టు 18.4 ఓవర్లలో 185/7 పరుగులు చేసి, 3 వికెట్ల తేడాతో విజయం సాధించింది.

ఈ విజయం తర్వాత అట్టడుగున ఉన్న తమిళనాడు జట్టు చివరి 3 మ్యాచ్‌లలో 2 విజయాలు సాధించి, 4వ స్థానానికి చేరుకుంది. గ్రూప్ డి లో జార?ండ్, రాజస్థాన్ అత్యధిక విజయాలతో మొదటి రెండు స్థానాల్లో నిలిచి తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాయి. ఈ సిరీస్‌లో బలమైన జట్టుగా భావించిన కర్ణాటక, 7 మ్యాచ్‌లలో కేవలం 2 విజయాలు మాత్రమే సాధించి, గ్రూప్ డి లో 5వ స్థానంతో తదుపరి రౌండ్‌కు వెళ్లే అవకాశాన్ని కోల్పోయింది. మిగిలిన గ్రూప్‌లలో, గ్రూప్ A నుంచి ముంబై, ఆంధ్రప్రదేశ్‌బీ గ్రూప్ B నుంచి హైదరాబాద్, మధ్యప్రదేశ్‌బీ గ్రూప్ C నుంచి పంజాబ్, హర్యానా జట్లు తదుపరి రౌండ్‌కు అర్హత సాధించాయి.

## 2027 వరల్డ్ కప్ వరకు వాళ్లే బ్యాక్‌బోన్..
# గౌతమ్ గంభీర్‌పై అఫ్రిది ఫైర్

**పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది మరోసారి భారత క్రికెట్‌పై సంచలన ప్రకటన చేసి వార్తల్లో నిలిచారు. ఈసారి అతను టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఘాటుగా విమర్శలు గుప్పించడమే కాకుండా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు గట్టిగా మద్దతు పలికారు.**

పాకిస్తాన్ మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రిది మరోసారి భారత క్రికెట్‌పై సంచలన ప్రకటన చేసి వార్తల్లో నిలిచారు. ఈసారి అతను టీమిండియా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై ఘాటుగా విమర్శలు గుప్పించడమే కాకుండా సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మలకు గట్టిగా మద్దతు పలికారు. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు ఈ ఇద్దరు ఆటగాళ్లు జట్టుకు వెన్నెముకలా ఉంటారని ఆయన స్పష్టం చేశారు.

విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ భారత జట్టుకు మాత్రమే కాకుండా, ప్రపంచంలోనే అత్యంత నమ్మకమైన వన్డే బ్యాట్స్‌మెన్‌లలో ఒకరని అఫ్రిది అన్నారు. ఇటీవల సౌతాఫ్రికా సిరీస్‌లో ఈ ఇద్దరు ఆటగాళ్ల అద్భుతమైన ప్రదర్శనను ఉదాహరణగా చూపిస్తూ.. 2027 వన్డే వరల్డ్ కప్ వరకు వీరు భారత జట్టుకు బ్యాక్‌బోన్ గా కొనసాగుతారని ఆయన బలంగా నొక్కి చెప్పారు. "విరాట్, రోహిత్ భారత బ్యాటింగ్ లైనప్‌కు నిజంగా వెన్నెముక. వారి తాజా ప్రదర్శనను బట్టి వారు 2027 వరల్డ్ కప్ వరకు సులభంగా ఆడగలరని స్పష్టమవుతోంది" అని అఫ్రిది పేర్కొన్నారు. కోహ్లీ, రోహిత్‌లను భారత్ ముఖ్యమైన టోర్నమెంట్‌లలో, కీలక సిరీస్‌లలో తప్పకుండా ఆడించాలని అఫ్రిది సలహా ఇచ్చారు. అయితే భారత జట్టు బలహీనమైన ప్రత్యర్థితో ఆడుతున్నప్పుడు, యువ ఆటగాళ్లకు అవకాశాలు ఇచ్చేందుకు వారిద్దరికీ విశ్రాంతి ఇవ్వవచ్చని ఆయన అభిప్రాయపడ్డారు. దీనివల్ల కీలక ఆటగాళ్లు పెద్ద టోర్నీలకు పవర్ఫుల్ గా ఉండవచ్చని సూచించారు. అఫ్రిది వ్యాఖ్యల్లో అత్యంత చర్చనీయాంశమైన భాగం, ఆయన భారత హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్‌పై చేసిన దాడి. గతంలో మైదానంలో కూడా వీరిద్దరి మధ్య అనేక వివాదాలు జరిగాయి. అఫ్రిది మాట్లాడుతూ.. "గౌతమ్ కోచ్‌గా తన ప్రయాణాన్ని ప్రారంభించిన తీరు చూస్తే, తన అభిప్రాయమే ఎప్పుడూ సరైంది అని అతను భావిస్తున్నట్లు అనిపించింది. కానీ కొంతకాలం తర్వాత, మీరు ఎప్పుడూ సరైన వారు కాలేరని నిరూపితమైంది" అని గంభీర్‌ను ఉద్దేశిస్తూ అన్నారు. కాగా గంభీర్ ఇప్పటికే 2027 వరల్డ్ కప్ ఇంకా చాలా దూరంలో ఉందని, యువ ఆటగాళ్లకు ఎక్కువ అవకాశాలు ఇచ్చి జట్టుకు కొత్త దిశానిర్దేశం చేయాలని చూస్తున్నట్లు స్పష్టం చేశారు. వన్డేలలో అత్యధిక సిక్సర్ల విషయంలో తన రికార్డును భారత కెప్టెన్ రోహిత్ శర్మ అధిగమించడంపై అఫ్రిది సంతోషం వ్యక్తం చేశారు. "రికార్డులు బద్దలు కొట్టబడటానికే ఉంటాయి.

# టీమ్‌లోకి రావాలంటే రూ.1.2 లక్షల డీల్.. బీసీసీఐ కళ్ల ముందే భారీ స్కామ్

**ప్రపంచ క్రికెట్‌ను ఐసీసీ నడిపినట్టే, భారత క్రికెట్‌ను బీసీసీఐ నడుపుతుంది. కొత్త టాలెంటును వెలికితీయడంలో ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయడంలో బీసీసీఐ ఎంత గానో కృషి చేస్తోంది. అయితే పుదుచ్చేరిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది.**

**ప్రపంచ క్రికెట్‌ను ఐసీసీ నడిపినట్టే, భారత క్రికెట్‌ను బీసీసీఐ నడుపుతుంది. కొత్త టాలెంటును వెలికితీయడంలో ఆటగాళ్లను అంతర్జాతీయ క్రికెట్‌కు సిద్ధం చేయడంలో బీసీసీఐ ఎంతో కృషి చేస్తోంది. అయితే పుదుచ్చేరిలో మాత్రం పరిస్థితి భిన్నంగా ఉంది.**

**అక్కడ బీసీసీఐ కళ్ల ముందు జరుగుతున్న ఫేక్ అండ్ ఫ్రాడ్ వ్యవహారం అందరినీ దిగ్భ్రాంతికి గురిచేస్తోంది.**

పుదుచ్చేరిలో క్రికెట్ టీమ్‌లలోకి రావడానికి ఆటగాళ్లు షార్ట్‌కట్ ఎంచుకుంటున్నారు. కొంతమంది వ్యక్తులు బీసీసీఐ, క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరికి పనిచేస్తూ, డబ్బు కోసం ఈ దందా నడుపుతున్నారు. డబ్బు తీసుకుని ఫేక్ అడ్రస్?లు క్రియేట్ చేయడం, అర్హత ధృవీకరణ పత్రాలను అందిస్తున్నారు. బీసీసీఐ అండర్లోనే జరుగుతున్న ఈ అక్రమాన్ని ప్రముఖ మీడియా దర్యాప్తులో బయటపడింది. గత 3 నెలల్లో కేంద్రపాలిత ప్రాంతమైన పుదుచ్చేరిలోని 2,000కు పైగా ఆటగాళ్ల రిజిస్ట్రేషన్ ఫారాలను పరిశీలించింది. డజనుకు పైగా మాజీ, ప్రస్తుత ఆటగాళ్లు, అధికారులతో మాట్లాడింది. అంతేకాకుండా నివాస, విద్యా సంస్థలకు సంబంధించిన అనేక చిరునామాలను కూడా క్షేత్రస్థాయిలో పరిశీలించిన తర్వాత ఈ నిజాలు వెలుగులోకి వచ్చాయి.




ఈ దర్యాప్తు ద్వారా ఒక వ్యవస్థీకృత చట్టవిరుద్ధ వ్యవస్థ నడుస్తున్నట్లు తేలింది. దీనిని అక్కడి ప్రైవేట్ క్రికెట్ అకాడమీ కోచ్‌లు నిర్వహిస్తున్నారు. వీరు వేరే రాష్ట్రాలకు చెందిన క్రికెటర్ల కోసం నకిలీ డాక్యుమెంట్లు క్రియేట్ చేస్తున్నారు. బీసీసీఐ నిబంధనల ప్రకారం పుదుచ్చేరిలో ఉండాల్సిన ఒక సంవత్సరం నివాస అవసరాన్ని ఇలా నకిలీ పత్రాలతో పూర్తి చేయించి, ఆ ఆటగాళ్లను స్థానిక ఆటగాళ్లుగా మారుస్తున్నారు. ఈ మొత్తం ప్రక్రియ ప్యాకేజ్ రూపంలో రూ.1.2 లక్షలు లేదా అంతకంటే ఎక్కువ మొత్తానికి జరుగుతోంది. ఈ అక్రమ మార్గమే క్రికెట్ అసోసియేషన్ ఆఫ్ పుదుచ్చేరి వివిధ వయో వర్గాల జట్లలో స్థానం సంపాదించడానికి దారి అవుతోంది.

ఈ అక్రమాలకు అతిపెద్ద సాక్ష్యం ఏమిటంటే.. వివిధ జట్లలో ఆడుతున్న 17 మంది స్థానిక క్రికెటర్లు మోతీనగర్‌లోని ఒకే ఆధార్ చిరునామాను ఉపయోగిస్తున్నారు. అయితే, ఆ ఇంటి యజమానిని సంప్రదించినప్పుడు, అద్దె చెల్లించనందున ఆ అద్దెదారులను నెలల క్రితమే ఖాళీ చేయించామని తెలిసింది. ఈ సిస్టమ్ వల్ల పుదుచ్చేరిలో పుట్టిన స్థానిక ఆటగాళ్లు అవకాశాలు కోల్పోయి, తీవ్రంగా నష్టపోతున్నారు. గత 4 సంవత్సరాలలో పుదుచ్చేరి 29 రంజీ మ్యాచ్‌లు ఆడింది, కానీ అందులో పుదుచ్చేరిలో పుట్టిన ఆటగాళ్లు కేవలం నలుగురు మాత్రమే ఉన్నారు. ఈ సీజన్‌లో జరిగిన వీనూ మన్కడ్ ట్రోఫీ ఓపెనింగ్ మ్యాచ్‌లో కూడా జట్టులోని 11 మందిలో 9 మంది ఇతర రాష్ట్రాల నుంచి వచ్చిన వారే కావడం గమనార్హం.

జన సాక్షి

బుధవారం 10 డిసెంబర్ 2025

## ‘ఉస్తాద్ భగత్ సింగ్’ ఫస్ట్ సింగిల్ ప్రోమో విడుదల




పవర్ స్టార్ పవన్ కల్యాణ్ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న చిత్రం ‘ఉస్తాద్ భగత్ సింగ్’. దర్శకుడు హరీశ్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఈ సినిమా నుంచి తాజాగా ఓ అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. చిత్రంలోని తొలి పాట ‘దేఖ్ లేంగే సాలా’ ప్రోమోను చిత్రబృందం విడుదల చేసింది. ఈ పూర్తి పాటను డిసెంబర్ 13న విడుదల చేయనున్నట్లు ప్రకటించింది. మైత్రీ మూవీ మేకర్స్ నిర్మిస్తున్న ఈ చిత్రంలో పవన్ సరసన శ్రీలీల కథానాయికగా నటిస్తోంది. ప్రస్తుతం ఈ సాంగ్ ప్రోమో సోషల్ మీడియాలో వైరల్ గా మారింది.

# ‘అఖండ 2 : తాండవం’కు లైన్‌క్లియర్

### 11న ప్రీమియర్స్ : 12న థియేటర్లలో విడుదల




మద్రాస్ హైకోర్టు గ్రీన్‌సిగల్ ఇవ్వటంతో ఈనెల 12న ‘అఖండ 2 : తాండవం’ సినిమా విడుదల కానుంది. ఈమేరకు హైదరాబాద్‌లో మంగళవారం సాయంత్రంనాడు 14 రీల్స్ ఫ్లస్ సంస్థ తరపున నిర్మాతలు రామ్ ఆచంట, గోపి ఆచంట మీడియా సమావేశంలో వివరాలు వెల్లడించారు. ఈరోస్ సంస్థకు 14 రీల్స్ ఫ్లస్ సంస్థల మధ్య జరిగిన చర్చలు ఫలప్రదం కావటం తో వివాదం కొలిక్కి వచ్చింది. 11న రాత్రి 9 గంటల నుంచి ప్రీమియర్స్, 12న థియేటర్లలో సినిమా విడుదల చేస్తామని ప్రకటించారు. పలు బాషల్లో బాలకృష్ణ-సంయుక్త మీనన్ జోడీగా తెరకెక్కిన సినిమా ‘అఖండ 2 : తాండవం’ ఈనెల ఐదోతేదీన విడుదల కావాల్సివుండగా ఆర్థిక లావాదేవీల వ్యవహారంతో వాయిదాపడిన విషయం తెలిసిందే. తాజాగా క్లియరెన్స్ రావటంతో డిస్ట్రిబ్యూటర్లు, ఎగ్జిబ్యూటర్లతో నిర్మాతలు చర్చలు జరుపుతున్నారు. మిగతా భాషల్లోనూ ఈ సినిమా విడుదల కానుంది.

#### టిక్కెట్ల రేట్లు పాతవేనా?

గతంలోనే ఉభయ తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సినిమా టిక్కెట్ల రేట్లను ప్రభుత్వాలు పెంచేశాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సింగిల్ స్క్రీన్‌లో రూ.50, మల్టీప్లెక్స్‌ల్లో రూ.100 ఒక్కో టిక్కెట్‌పై మూడురోజులపాటు పెంచుకోవచ్చని ఉత్తర్వుల్లో పేర్కొంది. అప్పట్లో ప్రీమియర్స్‌కు కూడా అనుమతి నిచ్చింది. ఈ ఒక్క షోకు ఏకంగా రూ.600 వసూలు చేసుకునే అవకాశం కల్పించింది. ఎపిలో ఇప్పటికే అఖండ-2 మూవీ టిక్కెట్ ధరలు పెంపునకు ప్రభుత్వం అనుమతులిచ్చింది. సింగిల్ స్క్రీన్స్‌లో రూ.75, మల్టీప్లెక్స్‌లో రూ.100 పెంచుకోవచ్చని ఉత్తర్వులను గతంలో జారీ చేసింది. ప్రీమియర్ షోలకు అనుమతి ఇవ్వడంతో పాటు.. ఏకంగా రూ.600లుగా టిక్కెట్ ధరలను నిర్ణయించింది. సినిమా ఆగిపోవటం, మళ్లీ తేదీ మారటంతో టిక్కెట్ల రేట్లు అలాగే ఉంటాయా? లేదా? మారతాయా? అనేది ఆయా రాష్ట్రప్రభుత్వాల నిర్ణయంపైనే ఆధారపడివుంటుంది.

#### ఓవర్సీస్‌లో విడుదల ఆలస్యం!

ఓవర్సీస్‌లో ‘అఖండ 2 సినిమా విడుదల ఆలస్యమయ్యే అవకాశం ఉంది. ఇప్పటికే హాలీవుడ్‌లో రెండు పెద్ద సినిమాల విడుదలతో థియేటర్లు బుక్కయ్యాయి. బాలకృష్ణ సినిమాకు వెంటనే ఓవర్సీస్‌లో థియేటర్లు కేటాయింపుకు సమయం పడుతుంది. ప్రపంచంలోని పలు దేశాల్లో థియేటర్లు కేటాయింపు ఉన్న చోట్ల విడుదలచేసి మిగిలిన చోట్ల మరోతేదీన విడుదల చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. ఇప్పటికే ఓవర్సీస్‌లో ఆన్‌లైన్‌బుకింగ్‌లకు సైట్ ఓపెన్ అయినట్లుగా సమాచారం.



## ‘వి.శాంతారాం’ చిత్రంలో జయశ్రీగా...

భారతదేశం గర్వించే చిత్రాలను తెరకెక్కించిన దర్శక, నిర్మాత, నటుడు వి.శాంతారాం జీవిత గాథను అభిజీత్ శిరీష్ దేశ్ పాండే తెరకెక్కిస్తున్నారు. ఇందులో శాంతారామ్ పాత్రను బాలీవుడ్ నటుడు సిద్ధాంత్ చతుర్వేది పోషిస్తున్నారు. శాంతారామ్ రెండవ భార్య, జయశ్రీ పాత్రలో తమన్నా భాటియా కనిపించబోతున్నారు. ఈ విషయాన్ని చిత్ర నిర్మాతలు రాహుల్ కిరణ్ శాంతారామ్, సుభాష్ కాలే, సరిత అశ్విన్ వర్దే తెలిపారు. ఈ సందర్భంగా తమన్నా పోస్టర్‌ను విడుదల చేశారు. జయశ్రీ అప్పట్లో ‘డాక్టర్ కుట్నీస్‌కి అమర్ కహానీ, శాకుంతల, చంద్ర రావ్ మోర్, దహేజ్’ తదితర చిత్రాలలో నటించి, నటిగా మంచి పేరు తెచ్చుకున్నారు. అలనాటి నటి పాత్రను తాను చేయడం ఎంతో ఆనందాన్ని కలిగిస్తోందని, తనకు ఈ పాత్ర ఇచ్చిన ‘వి శాంతారాం’ మేకర్స్‌కు ధన్యవాదాలు తెలియచేస్తున్నానని తమన్నా ఈ సందర్భంగా చెప్పారు.

## ‘నరసింహ’ సీక్వెల్ ‘నీలాంబరి’



కె.ఎస్.రవికుమార్ దర్శకత్వంలో రజనీకాంత్ హీరోగా, సౌందర్య, రమ్యకృష్ణ నటించిన ‘నరసింహ’ సినిమాకి సీక్వెల్ రానుంది. ఈ విషయాన్ని రజనీకాంత్ స్వయంగా ప్రకటించారు. టైటిల్ కూడా వెల్లడించడంతో అభిమానులు సంబరపడుతున్నారు. డిసెంబర్ 12న రజనీకాంత్ 75 ఏళ్లు పూర్తి చేసుకోనున్న సందర్భంగా ‘నరసింహ’ చిత్రాన్ని రీరిలీజ్ చేయనున్నారు. ఈ రీరిలీజ్ ప్రచారంలో భాగంగా రజనీ ప్రత్యేక వీడియో విడుదల చేశారు. అందులోనే సీక్వెల్‌ను ప్రకటించారు. ‘ఆడవాళ్లందరూ గేట్లు బద్దలు కొట్టి థియేటర్లలోకి వచ్చిన సినిమా ‘నరసింహ’. అలాంటి ఈ చిత్రానికి సీక్వెల్ తీయనున్నాం. ఎన్నో సినిమాలు రెండు భాగాలుగా వస్తున్నాయి. అలాంటప్పుడు ఇంత సూపర్ హిట్ సినిమాకు సీక్వెల్ ఎందుకు తీయకూడదు అనిపించింది. రోబో 2.0 (రోబో సీక్వెల్), జైలర్ 2 చేసేటప్పుడు ఈ ఆలోచన వచ్చింది. నరసింహ రెండో భాగాన్ని ‘నీలాంబరి’ అనే టైటిల్‌తో మీకు అందిస్తాం. ప్రస్తుతం దీని స్టోరీపై చర్చలు నడుస్తున్నాయి’ అని రజనీకాంత్ చెప్పారు. ‘ఈ నరసింహ కథను నేను రాశాను. స్నేహితుల పేర్లతో నిర్మించాను. ఇందులో ఎంతో పవర్‌ఫుల్ పాత్ర నీలాంబరి కోసం ఐశ్వర్యారాయను సంప్రదించాం. కానీ, ఆమె ఆసక్తి లేదని తెలిపారు. ఆ తర్వాత శ్రీదేవి, మాధురీదీక్షిత్ పేర్లను కూడా పరిశీలించాం. అలా చాలామంది పేర్లు చర్చించుకున్న తర్వాత దర్శకుడు రమ్యకృష్ణ అయితే న్యాయం చేయగలరని చెప్పారు. దీంతో రమ్యను ఎంపిక చేశాం’ అని రజనీ తెలిపారు.

## వరుణ్ ‘నయనం’ ట్రైలర్ విడుదల




వరుణ్ సందేశ్ ప్రధాన పాత్రలో నటిస్తున్న తాజా వెబ్‌సిరీస్ ‘నయనం’. స్వాతి ప్రకాష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్‌లో ప్రియాంక జైన్, ఉత్తేజ్, అలీ రెజా, రేఖా నిరోషా, హరీష్ లాంటి నటీనటులు ముఖ్య పాత్రలు పోషించారు. సస్పెన్స్, డ్రామా అంశాలు ప్రధానంగా ఉన్న ఈ సిరీస్ ఈ నెల 19 నుంచి జీ5 వేదికగా స్ట్రీమింగ్ కానుంది. రిలీజ్ డేట్ దగ్గర పడుతుండటంతో, మేకర్స్ ప్రమోషన్ కార్యక్రమాలు వేగవంతం చేశారు. ఇందులో భాగంగా, తాజాగా ఈ వెబ్ సిరీస్ ట్రైలర్‌ను విడుదల చేశారు. సిరీస్ మొత్తం ఓ డాక్టర్ చుట్టూ తిరిగే రహస్యాలు, థ్రిల్లింగ్ అంశాలతో నిండి ఉంటుందని ఈ ట్రైలర్‌లో చూపించారు.